క్లుప్తంగా

ఉండి పీహెచ్‌సీలో ఏఆర్‌టీ మందులు

ఉండి: హెచ్ఐవీ బాధితులకు అవసరమైన ఏఆర్‌టీ మందులను ఉండి పీహెచ్‌సీ ద్వారా ఉచితంగా అందించే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించినట్టు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ భానునాయక్ తెలిపారు. ఉండి పీహెచ్‌సీలో ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయిచంద్ర, పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ఆర్ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి పీఎం కేవీవై దోహదం

భీమవరం (ప్రకాశంచౌక్): యువత నైపుణ్యాభివృద్ధికి ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎం కేవీవై) శిక్షణ దోహదపడుతుందని ఎస్ఆర్‌జీ ఎక్స్ సోలార్ సర్వీసెస్ ఎండీ జి.నారాయణరాజు పేర్కొన్నారు. శనివారం ఎస్ఆర్‌కేఆర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో పీఎంకేవీవైలో శిక్షణ పొందిన అభ్యర్థులకు డాక్టర్ జి.మహేష్ అధ్యక్షతన సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు ఎస్వీ రంగరాజు మాట్లాడుతూ ఉన్నత స్థానానికి ఎదిగేందుకు యువత నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.మహేష్ మాట్లాడుతూ పీఎంకేవీవైలో శిక్షణ పొందిన 240 మందిలో 200 మందికి నిర్వహించిన పరీక్షల్లో 195 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

ఆలయాల రక్షణే లక్ష్యం

భీమవరం (ప్రకాశంచౌక్): ఆలయాల రక్షణ కోసమే జనవరి 5న హైందవ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ ఉత్తర ప్రాంతం అధ్యక్షుడు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు అన్నారు. భీమవరం మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులచే తాడిమళ్ల వారి ప్రాంగణంలో హైందవ శంఖారావం సభ పోస్టర్, బ్యానర్ విడుదల చేశారు. శ్రీవెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు 5న ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కేసనపల్లి (గన్నవరం ఎయిర్‌పోర్ట్ ఎదురుగా) విజయవాడలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ గుప్తా, పీఆర్‌ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు, కనగర్ల విజయ రామకృష్ణ, చవ్వా శ్రీనివాస సుబ్బారావు మాట్లాడారు.

హెల్మెట్ వాడకం తప్పనిసరి

భీమవరం (ప్రకాశంచౌక్): వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా రవాణా అధికారి టి.ఉమా మహేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో హెల్మెట్ వినియోగ అవగాహన బ్రోచర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం మృతులు హెల్మెట్ లేని కారణంగానే చోటుచేసుకుంటున్నట్టు చెప్పారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంవీఐ కేఎస్ఎన్ ప్రసాద్, సీహెచ్ వెంకటరమణ, ఎ.రవికుమార్, ఎస్వీ సత్యనారాయణ, పులపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం భగవత్ సేవతో సమానం

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక మారుతి టాకీస్ సెంటర్‌లోని దాసాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమద్‌వ్రత వార్షిక మహోత్సవాల ముగింపు రోజు శనివారం మహా నివేదనకు ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబు హారతులు ఇచ్చి ప్రారంభించారు. అన్నదానం చేయడం భగవత్ సేవతో సమానమని ఎమ్మెల్యే అన్నారు. వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. తొలుత స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేసి, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ గొట్టుముక్కల నాగ సీతారామరాజు, టీడీపీ, జనసేన నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టెక్నాలజీని ఉపయోగిస్తే లాభాలు

పాలకోడేరు: టెక్నాలజీని వ్యవసాయ రంగంలో వినియోగిస్తే హార్టికల్చర్ కూడా అభివృద్ధి చెంది ఆర్గానిక్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయని ప్రముఖ సాంకేతిక నిపుణులు ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతి రాజు పేర్కొన్నారు. కళాశాల టెక్నాలజీ సెంటర్, ఐడియా ల్యాబ్ సంయుక్తంగా డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై ఐదు రోజుల అధ్యాపక శిక్షణ శనివారం ముగిసింది. మోగల్లులోని జగపతిరాజు క్షేత్రంలో టెక్నాలజీని ఉపయోగించి చేస్తున్న హార్టికల్చర్, అగ్రికల్చర్ సాగును స్వయంగా చూపించారు.

సీతా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

భీమవరం (ప్రకాశంచౌక్): తాడేపల్లిగూడెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ పోటీల్లో భీమవరం సీతా పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కళాశాల పీడీ జీబీఎస్ కుమార్ రాజు తెలిపారు. బాలుర, బాలికల విభాగాల్లో ప్రతిభ చూపిన తమ విద్యార్థినీ విద్యార్థులు జనవరిలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటారని పేర్కొన్నారు. వీరిని శనివారం కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

భీమవరం (ప్రకాశంచౌక్): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు భీమవరం పట్టణంలో అంబరాన్నంటాయి. వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు శనివారం వాడవాడాల కేకులు కట్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జగనన్నకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు అధ్యక్షతన పార్టీ సీనియర్ నాయకుడు కోడే యుగంధర్ ఆధ్వర్యంలో భీమవరం ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు, బాలింతలకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి వద్ద పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వేండ్ర వెంకట స్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏఎస్ రాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రామరాజు, మాజీ కౌన్సిలర్ యుగంధర్, కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పనిచేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కోడె విజయలక్ష్మి, గుంటి ప్రభు, బడుగు అశోక్ బాబు, అల్లూరి నాగవల్లి, పాలవెల్లి మంగ, ఎస్‌కే రబ్బాని, బొకూరి విజయరాజు, కందికట్ల నాగరాజు, పెచ్చెట్టి ప్రసాద్, షేక్ అన్సారీ, మాణిక్యాలరావు, బొత్స ధర్మ, ఎస్‌కే పాషా, గుమ్మడి రాధిక, బలే ఏసుబాబు, కముజు శ్రీను, వర్మ, భవాని, రామకృష్ణ వర్మ చిగురుపాటి రాజు, నాని, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



రాయప్రోలు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం



ప్రకాశంచౌక్ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేస్తున్న నాయకులు, యువత

చీరల పంపిణీ

పార్టీ నేత అడ్వకేట్ రాయప్రోలు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్‌లో మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. పట్టణంలోని 500 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేగిరాజు రామకృష్ణంరాజు, వేండ్ర వెంకటస్వామి, రాయప్రోలు శ్రీనివాసమూర్తి, చినమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసిన గొప్ప నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. జగన్ హయాంలో సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.3 లక్షల కోట్లు నేరుగా పారదర్శకంగా ప్రజలకు అందాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో కామన నాగేశ్వరరావు, పాలవెల్లి మంగ, బీఆర్‌కే రాజు, గంటా సుందర్‌కుమార్, కొప్పుల సత్తిబాబు, నందమూరి ఆంజనేయులు, ఎల్‌వీ ప్రసాద్, గుంటి ప్రభు, పెచ్చెట్టి ప్రసాద్, బొగ్గు జయరాం, పతివాడ రాజేంద్ర, పతివాడ శేషు, జట్ల రాంబాబు, తుంపాల శ్రీను, రెడ్డి, రంగ తదితరులు పాల్గొన్నారు.

52 కిలోల కేక్ కటింగ్

వైఎస్సార్ సీపీ యూత్ నాయకుడు గంటా రాహుల్ రిచర్డ్స్ ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశంచౌక్ సెంటర్‌లో 52 కిలోల కేకును కట్ చేసి జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం అయ్యే వరకు ఆయన బాటలోనే పయనిస్తామని రాహుల్ అన్నారు. కార్యక్రమంలో నాయకులు గంటా సుందర్ కుమార్, పట్టెం శుభకర్, అంబటి ఆనంద్ కుమార్, జి.దినేష్, జీడీ కరుణాకర్, గెడ్డం జార్జ్, కర్రి కళ్యాణ్, సంది దానియేలు, కటక్ సురేష్, గంటా అనితా రాణి తదితరులు పాల్గొన్నారు.

చినపేట సెయింట్ పాల్స్ ఆలయంలో..

వైఎస్సార్ సీపీ నేత జక్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేదల అభివృద్ధికి కృషి చేసిన జగన్ వెంటే తామూ నడుస్తామని జక్రి స్పష్టం చేశారు. నాయకులు గాదిరాజు రామరాజు, కోనాల బన్ను, జట్ల రాంబాబు, మువ్వలరాజు, కోనాల రమేష్, శోడదాసి యాకోబు, చిందాడ ఇస్సాకు, గొల్లమందల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం మండలంలో..

వీరవాసరం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు వీరవాసరం మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. నవుడూరు జంక్షన్‌లో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు కేక్, బ్రెడ్, పండ్లు, పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. వీరవాసరం తూర్పు చెరువు సెంటర్లో భారీ కేకు పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. రాయకుదురు, తోలేరు, పిరికిపాలెం, వడ్డేగూడెం, అండలూరు, కొనితివాడ, బలుసుగొయ్యిల పాలెం, నేలపోగుల, మత్స్యపురిపాలెం, బాలేపల్లి, మెంటేపూడి, దూసనపూడి గ్రామాల్లో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. చెల్లెం ఆనంద ప్రకాష్ కుమార్, నేతల జ్ఞాన సుందరరాజు, మద్దాల అప్పారావు, మానుకొండ ప్రదీప్ కుమార్, చికెలే మంగతాయారు, పాల లక్ష్మి కుమారి, బోను జోష్ణ దేవి, వీరవల్లి కుసుమకుమారి, వీరవల్లి రాధాకృష్ణ, గుబ్బల శ్రీనివాసరావు, నాగరాజు శ్రీనివాసరాజు, ఎరకరాజు ఉమా శంకర్ రాజు, బొంతు రమేష్, నాగరాజు, గోపాలకృష్ణంరాజు, నాగరాజ్ సత్యనారాయణ రాజు, దండు రామచంద్రరాజు, సైదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



నవుడూరులో బ్రెడ్, పండ్లు, పాల ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జగన్ హయాంలో సంక్షేమం సుస్థిరం

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పీవీఎల్
- ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు
- పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ

కాళ్ల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ప్రజలు ఉన్నారని, ఆయన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వైఎస్సార్ సీపీ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం పెద అమిరంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచారు. వద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. జగన్ హయాంలో అమలు చేసిన పథకాలు మరువలేనివని, ప్రజలంతా సంతోషంతో ఉండేవారని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి, పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పీవెల్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్న రాంబాబు, పీవీ ఆర్కే ఆంజనేయ రాజు, కటిక శ్రీదేవి, నాయకులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, నంద్యాల లక్ష్మి సీతారామయ్య, వేగేశ్న జయ రామ కృష్ణంరాజు, మంతెన సునీల్ రాజు, మన్నె నాగ రాజు, గులుపల్లి అచ్చారావు, గులువెలి ధనుంజయ్, కటారి లక్ష్మీపతి రాజు, వీరమల్లు బోసు, గుండు నాగేశ్వరరావు, పెన్మెత్స రంగరాజు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



పెద అమిరంలో జగన్ పుట్టిన రోజు కార్యక్రమంలో పీవీఎల్ నరసింహరాజు, నాయకులు

గుర్తుకొస్తున్న జగన్ సేవలు

ఆకివీడు : వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో చేసిన సేవల్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నంద్యాల సీతారామయ్య అన్నారు. జగన్ పుట్టిన రోజు వేడుకల్ని స్థానిక వైఎస్సార్ సెంటర్, కుప్పనపూడి, సిద్ధాపురం గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సెంటర్‌లో పార్టీ మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు సీతారామయ్య, అంబటి రమేష్, నాయకులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంపై ఆరు నెలలకే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. చాలా వరకూ పథకాలను నిలుపుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వంద మంది పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. సమావేశంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, నాయకులు గుండా సుందర రామానాయుడు, కె.శిరెడ్డి మురళి, జి.ధనరాజు, మోరా జ్యోతి శ్రీనివాసరెడ్డి, ఎస్కే ఆరీఫ్, గాలి సామ్రాజ్యం, ఎస్కే హుస్సేన్, కౌన్సిలర్లు గేదెల అప్పారావు, దొడ్డి జగదీష్, ఎండీ జక్కీ, ఆలీ, మన్నే లలితాదేవి, గుండుగొలను సావిత్రి, పడాల కిషోర్ రెడ్డి, జంపన సత్యనారాయణరాజు, అట్లూరి సంజయ్, కొట్టు మాణిక్యాలరావు, కుర్రెళ్ల పోలు, మెంటే లక్ష్మణరావు, ఎరిచర్ల గ్లాడ్‌సన్, భూపతిరాజు బుజ్జిరాజు, హనుమంతు మధు, చిట్టిబాబు, కమతం మహేష్, రాజు, కొత్త కోట ఆంజనేయులు, మల్లారెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న స్ఫూర్తితో పోరాటం

ఉండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకను ఉండి సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. వృద్ధులు, పేదలకు వస్త్రదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు దోపిడీకి గురవుతున్నారని, మద్యం ఏరులై పారుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో జానపద కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జిల్లా అధికార ప్రతినిధి జి.సుందర్ కుమార్, గలావిల్లి ధనుంజయ, అంగర రాంబాబు, బొడ్డు నాగన్న, రాయి సతీష్, శేషాద్రి శ్రీను, మాజీ సర్పంచ్‌లు తాటిపట్టి పెదవీరప్ప, నక్కా చెన్నకేశవరావు, ముదునూరి కొండరాజు, గుండాబత్తుల సుబ్బారావు, కరిమెరక శివనాగరాజు, సానబోయిన దుర్గారావు, వర్రే పైడియ్య, గిరడ శ్రీను, బాతు జాన్సన్, దానం విద్యాసాగర్, సిరికి ఎర్రయ్య, అడబాల నానీ, పోతురాజు, వి.మాణిక్యాలరావు, బేతాళ పుష్ప, బొండాడ వీర్రాజు, రాయి శ్రీనివాస్, సత్యనారాయణ, పిన్నింటి రాము, మహేష్, బండి మధు తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరు మండలంలో వేడుకగా..

పాలకోడేరు: మండలంలోని పలు గ్రామాల్లో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విస్సాకోడేరు, మోగల్లు, పెన్నాడ, పాలకోడేరు, శంగవక్షం తదితర గ్రామాల్లో కేకులు కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంచారు, వైఎస్ విగ్రహాల వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు డీఆర్ స్వర్ణలత, నాగరాజు పెన్మత్స సీతారామరాజు, కె.రాజేష్, దేవిడ్రాజు, కె.యాకోబు, వెంకటేశులు, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఉండి సెంటర్‌లో వస్త్రదానం చేస్తున్న నాయకులు



విస్సాకోడేరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



ఆకివీడు వైఎస్సార్ సెంటర్‌లో దుప్పట్లు పంచుతున్న నాయకులు

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

వీరవాసరం: వైఎస్సార్ సీపీ మండల స్థాయి విస్తృత సమావేశం ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు నౌడూరు జంక్షన్‌లోని పద్దాల వెంకమ్మ ఆలయం ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ తెలిపారు. సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, నర్సాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ తదితరులు హాజరవుతారని వివరించారు. పార్టీ శ్రేణులు, అభిమానులంతా హాజరుకావాలని కోరారు.

కాలం చెల్లిన సరుకులు విక్రయిస్తే చర్యలు



మాట్లాడుతున్న జేసీ రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం (ప్రకాశంచౌక్): కాలం చెల్లిన సరుకులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టరు రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో శనివారం ఆయన వర్తక వ్యాపారులు, బేకరీ, స్వీట్స్, హోటల్స్ యజమానులు, సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆహార పదార్థాల తయారీలో టేస్టింగ్ సాల్ట్, ఫుడ్ కలర్స్, తదితర పదార్థాలను వాడొద్దని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించవద్దని ఆదేశించారు. ప్యాకింగ్‌లపై తయారీ కేంద్రాల చిరునామాలు, కస్టమరు కేర్ నెంబర్లు, ఈమెయిల్ అడ్రసులు తప్పనిసరిగా ఉండాలన్నారు. తూకంలో తేడాలు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అన్నారు. ధరలు పట్టిక అందరికీ కనపడేలా డిస్‌ప్లే చేయాలన్నారు. క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. గుడ్డ సంచులు, పేపరు సంచులు మాత్రమే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంటు ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాసరావు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎ.సుందర్ రామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి పూర్వ వైభవం తీసుకొద్దాం



బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజును సత్కరిస్తున్న పీవీఎల్



ఉండిలో వైఎస్సార్ సీపీ నాయకులను సత్కరిస్తున్న దృశ్యం

కాళ్ల: ప్రజల పార్టీ అయిన వైఎస్సార్ సీపీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఆ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. కాళ్ల మండలం పెద అమీరంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆయన్ని పార్టీ వివిధ విభాగాల్లో జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మన్నే నాగరాజు, గులువల్లి ధనుంజయలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పీవీఎల్ అభినందించారు.

జగన్ నమ్మకాన్ని వమ్ముకానివ్వం

ఉండి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీలో పనిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని జిల్లా అధికార ప్రతినిధి జి.సుందర్ కుమార్, జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు గలావిల్లి ధనుంజయ, నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శేషాద్రి శ్రీనివాస్ అన్నారు. పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయమని వారు తెలిపారు. శనివారం ఉండిలో పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. నాయకులు వారిని అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమంలో నాయకులు గులిపల్లి అచ్చారావు, అంగర రాంబాబు, బొడ్డు నాగన్న, రాయి సతీష్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

భీమవరం (ప్రకాశంచౌక్): సంక్రాంతి పండుగకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు జిల్లా ప్రజా రవాణాధికారి ఎన్‌వీఆర్ వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంక్రాంతికి జనవరి 9, 10, 11, 12 తేదీల్లో హైదరాబాద్ నుంచి జిల్లాలోని 4 డిపోల పరిధిలోని బస్టాండ్లకు రోజుకు 30 ప్రత్యేక సర్వీసులు నడుస్తాయన్నారు. ప్రత్యేక సర్వీసుల్లో వచ్చి వెళ్లడానికి ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేయించుకున్న వారికి రేటులో 10 శాతం రాయితీ ఇస్తామన్నారు. సాధారణ ధరలకే ప్రత్యేక సర్వీసులు అందిస్తున్నట్టు తెలిపారు. ఆర్టీసీలోని కార్గో డోర్ డెలివరీ సర్వీస్‌ను ప్రజలు వినియోగించుకోవాలని వరప్రసాద్ కోరారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఆకివీడు : సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి రోజూ రెండు గంటలు యోగా చేయడం ఉత్తమమని యోగాసనాచార్యులు ఉండ్రమట్ల సాంబశివరావు అన్నారు. స్థానిక పతంజలి యోగారోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఆదిత్య విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

- పాలకోడేరు: భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పెన్నాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కొప్పర్తి సురేష్ మాట్లాడుతూ ఏకాగ్రతకు ధ్యానం చక్కటి మార్గమన్నారు. విద్యార్థులకు ధ్యానంలో శిక్షణ ఇచ్చారు.
- భీమవరం (ప్రకాశంచౌక్): దైనందిన జీవితంలో ధ్యానం చేయడం ద్వారా మేలు జరుగుతుందని విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ మంగం వేణు అన్నారు. కళాశాలలో విశ్వమెడిటేషన్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించారు.
- భారతీయ విద్యా భవన్ స్కూల్‌లో వరల్డ్ మెడిటేషన్ సందర్భంగా యూఎన్‌ఓ పిలుపు మేరకు 800 మందితో ప్రపంచ ధ్యానం దినోత్సవం ఘనంగా నిర్వహించామని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవి పద్మ అన్నారు. భవన్ స్కూల్ వైస్ చైర్మన్ అచ్యుత రామరాజు, కేజీఆర్ఎల్, డీఎన్ఆర్ విశ్రాంత ప్రిన్సిపాల్స్ మాట్లాడారు.